ని సాధించి ప్రతిష్ఠంగా మారడం సహజం, కాని పురుషాంగంలో వున్న కండరాలు వ్యాయామం వల్ల ఇతర కండరాల మాదిరిగా దృఢంగా తయారు కాజాలవు. కాక పోతే వ్యాయమం వల్ల పురుషాంగం చుట్టూరా, గజ్జల్లో గల కండరాలు దృఢంగా తయారై శీఘ్రస్కలనాన్ని ఆపడంలో సహకరించవచ్చు. వ్యాయామం వల్ల శరీరంలోని అన్ని భాగాలకు రక్తప్రసారం ఎక్కువైనట్లే పురుషాంగానికి మరియు దాని చుట్టూరా గల గజ్జల్లోనికి రక్త ప్రసారం ఎక్కువై అంగస్తంభనకు దోహదం చేయవచ్చు. అంతే కాకుండా వ్యాయామం వల్ల లైంగిక సంబంధిత గ్రంధి అయిన ప్రోస్టేట్ గ్రంధి చుట్టూ గల కండరాలను బలపరిచి ఆ గ్రంధి వల్ల వచ్చే లోపాలన్ని నవరించవచ్చు.

అబ్దుల్ పాషా: తెనాలి

★ రతిలో పాల్గొనడానికి ఏదైనా 'స్టాండర్డ్ టైం' వుందా?

● అనుకూలంగా వుంటే ఏ సమయంలోనైనా రతిని స్వేచ్ఛగా జరుపుకోవచ్చు. కాకపోతే మీకు కోరిక మరియు తీరిక వున్నప్పుడు ఎదుటి భాగస్వామికి వుండక పోవచ్చు. ఇరువురికి కోరిక తీరిక వున్నప్పుడు చుట్టూ వున్న పరిస్థితులు అనుకూలించక పోవచ్చు. ఇలాంటప్పుడు రతిలో పాల్గొనడానికి 'స్టాండర్డ్ టైం' అంటూ ఏలా లెక్కించగలం చెప్పండి? ఇకపోతే జంతువులు మాత్రం కొన్ని ఋతువులలోనే కలుస్తుంటాయి. ఆయా ఋతువులలో ఏ వేళలోనైనా అవి సంభోగంలో పాల్గొనడం మన దృష్టికి వస్తూనే వుంటాయి. కాని మనుషులకు మాత్రం రతిలో పాల్గొనే ఋతువులు లేవు. వేళలు లేవు.



## అందులో నేనెందుకు?

ఇప్పటికే పరిశ్రమలో హీరోయిన్స్ మధ్య పరుగుల పోటీ నడుస్తోంది. అందులో నేనెందుకు? అందుకే ఒక తరహా ఆర్ట్ పిక్చర్స్‌కి నేను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాను. ఇక పత్రికలలో నాగురించి వచ్చే వార్తల విషయం అంటారా— జర్నలిస్టుల ఊహలకు అనుగుణంగా నా జీవితాన్ని మలుచుకోవాల్సిన అవసరమేముందా? అంటోంది డింపుల్ కపాడియా.

# విజేత

కథరాయాలని పట్టుపట్టి కూర్చుంది విజేత.

ఎన్నివార, పక్ష, మాసపత్రికలు. అవిగాక రకరకాల దినపత్రికలు. అన్నిట్లోనూ కథలు, సీరియల్స్...

ఒక్కసారి మందు రుచి చూస్తే ఆపై వదులుకోను ఎంత బ్రహ్మతరమో అలాగే ఈ రచనా వ్యాసంగము!

కీర్తికండూతి సరస్సులో తానూ తలమునకలు కావాలనే కలం చేపట్టింది.

రచన అంటే సాముగరిడీనా? వళ్లరప్పితే చేతులు, కాళ్ళు విరిగి పుత్తూరు కెళ్ళాలని భయపడ్డానికి...

'సాధనమున పనులు సమకూరుధరలోన...'

శతకకారుని పద్యం మననం చేసుకొంటూ...

'నా పేరులోనే ఉంది విజయం. ఇంక రాయడానికెందుకు వెనుకంజ?' అని గట్టి పట్టులోనే మరీ కూర్చుంది.



ఇంతకూ ఏం రాయాలి? రాసింది ముందు ఎడిటర్లకు నచ్చాలి. అది దృష్టిలో పెట్టుకొనే జాగ్రత్తగా ప్లాట్ ఎన్నుకోవాలి!

ఈ రోజుల్లో ఏ పత్రికలో చూసినా లవ్‌స్టోరీస్. కొసమెరుపుగా మలచడంలోనే ఉంది ప్రజ్ఞ.

ఆ... ఆ సబ్జెక్ట్‌ను ఎన్నుకొంటే సరి!

ప్రేమంటే గుర్తుకొచ్చింది, రాజేష్ తనవెంట పడ్తున్నాడు ఈ మధ్య.

అతనికేసి తలెత్తి చూసిందా, స్టైలింగ్... క్రాఫ్ సవరింగ్... చూపుల్లో ఫీలింగ్...

ఇంటిమలుపు తిరగ్గానే వెనక్కు మళ్ళుతున్నాడు. ఇంతవరకు ఓ లవ్‌లెటర్ రాసిన పాపానపోలేదు. ఏనాడూ 'డియర్!' సంబోధన లేదు.

ఆ ఇతివృత్తాన్నేమని రాస్తుంది?

హుషారుగా చెందింది. కాగితంపై ప్రథమంలో రాసిన 'ఓం' మినహా ఒక్క అక్షరం దొర్లితేనా?

సందట్లో సడేమియాలా అప్పుడే 'అమ్మాయ్!' తల్లి పిలుపు.

'ష్! ఇంతదాకా సాయం చేసొచ్చానా, వదిలెయ్యకూడదూ? ఈవిడకు పనిసాయానికి నాలుగుచేతులు, నాలుగు కాళ్ళుండాలి. ఇంట్లో ఉంటే ఇదే వరస!' స్వగతంగా విసుక్కుంటూ.

'ఏమిటమ్మా?' గొంతచ్చింది విజేత.

'రా ఇటు!'

'ఎందుకమ్మా?'

'రమ్మంటూంటే...'

'పట్టువిడువదుగా...' ఉస్సూరుమంటూ లేచి నిల్చుంది విజేత.

నాలుగడుగులు వేసిందో లేదో, వాకిట్లోనే ఎదురయ్యాడు రాజేష్.

'మిమ్మల్ని పిలుస్తున్నా ఎంతకూ రాకపోయేసరికి నన్నే ఇటుపంపారు మీ అమ్మగారు. నేనెందుకు వచ్చానంటే... అలా వింతగా చూస్తున్నారేమిటి మీరెరిగిన రాజేష్‌నే!'

'రండి, కూర్చుండురు...' అతన్ని లోనికి ఆహ్వానించింది విజేత.

వచ్చిన వైనం మూడుముక్కల్లో చెప్పి ఎలా ఆకస్మికంగా వచ్చాడో అలాగే నిష్క్రమించాడు రాజేష్.

అతనికి ఆడవాళ్ళతరపున తనమద్దతు నివ్వాలట. కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ లీడర్‌గా నిలబడ్డానికి.

నిన్నటి రోజువరకు జులాయిలా వెంటపడ్డవాడు... ఈ రోజుకల్లా వేషం మార్చేసి, పెద్ద రాజకీయవేత్తలా మాటల నైపుణ్యంలో తన తల్లినే బురిడీకొట్టించి సరాసరి తనగదిలోకే వచ్చేశాడు. ఏమాత్రం ఝంకు గొంకులేకుండా తనకళ్ళల్లో కళ్ళుంచి విషయం చెప్పి అతడని దారి పట్టాడంటే...

అదీ కార్యసాధకుల లక్షణం!

అతని ఊసరవెల్లి తత్వాన్నే కథగా మలిచితే... బుర్రలో స్పార్క్ తళుక్కుమని హుషారుగా కాగితం మీదికి కలంపోనిచ్చింది విజేత.

— వి.ఎం.ఎస్. స్వాతి.